VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 15 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 64

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

మా దీదీగా వచ్చా..ఆందోళన విరమించండి

# హైడ్రాకు చట్టబద్ధత



**చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా కోసం ప్రత్యేక ట్రెబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.**

**ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి**

**విధివిధానాల రూపకల్పనకు సర్కారు కసరత్తు**

**హైదరాబాద్:** చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా కోసం ప్రత్యేక ట్రెబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ సంస్థకు చట్టబద్ధత కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. త్వరలో జరిగే శాసనసభ సమావేశాల్లో దీనిపై బిల్లును ప్రవేశపెట్టాలని ఇప్పటికే నిర్ణయించింది. నిర్మాణాల కూల్చివేత సందర్భంగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలవుతున్నాయి. దాంతో అక్కడ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఆయా కేసుల్లో నిర్మాణదారులకు, యజమానులకు తక్షణమే సాంత్వన లభించేందుకు, త్వరితగతిన వ్యాజ్యాల పరిష్కారానికి కూడా ట్రెబ్యునల్ అవసరమని ప్రభుత్వం గుర్తించింది. పైగా హైకోర్టుపై భారాన్ని తగ్గించేందుకు ట్రెబ్యునల్ ఏర్పాటు చేయడం ఉత్తమమన్న న్యాయ నిపుణుల సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. ఒకవేళ ట్రెబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలున్న పక్షంలో హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది.

సభ్యులుగా వివిధ రంగాల నిపుణులు

రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన

అధికారాలను హైడ్రాకు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాల్టాచట్టం నుంచి కొన్ని అధికారాలను సైతం దీనికి దఖలు పరుస్తారని తెలుస్తోంది. ఇక ట్రెబ్యునల్ ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. వివిధ రంగాలకు చెందిన ముగ్గురు నిపుణులు సభ్యులుగా ఉంటారని, అవసరమైతే మరో ఇద్దరికి అవకాశమిస్తారని తెలుస్తోంది. ఆర్డినెన్స్‌లో

ట్రెబ్యునల్ అంశాన్ని ప్రస్తావించేందుకున్న అవకాశాలను

ప్రభుత్వం పరిశీలిస్తోంది. తెలంగాణ రెరా, దేవాదాయ శాఖల ట్రెబ్యునళ్ల మాదిరిగానే హైడ్రాకు సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.



2లో

**దశాబ్దాల తరవాత దోడాకు ప్రధాని**

ఎన్నికల ప్రచారం కోసం కదిలిన మోడీ

దోడాలో ఎన్నికల సభతో రికార్డు



2లో

**దేశవ్యాప్తంగా భారీ వర్షాలు**

విస్తరిస్తున్న నైరుతి పవనాలు

ఉత్తరాదిలో పలుచోట్ల భారీ వర్షాలు

# వ్యవ'సాయం'పై కీలక సమాలోచనలు!

**రుణమాఫీ, రైతుభరోసా, పంటల బీమాలపై చర్చ**

**హైడ్రా చట్టబద్ధతపై ఆర్డినెన్స్‌కు అవకాశం**

**కులగణన, రేషన్‌కార్డుల జారీకి మార్గదర్శకాల జారీ యోచన**

**20న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ నెల 20న సచివాలయంలో జరగనుంది. వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, రైతు భరోసా, పంటల బీమా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదంతోపాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను తొలగిస్తుండగా కొందరు అడ్డుకుంటున్నారు. మరికొందరు హైడ్రాకు కూల్చివేతల అధికారమే లేదంటూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశంపై మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తమున్న వారికి మాఫీ



జరగలేదు. దాంతో వీరికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనికి క్యాబినెట్ ఆమోదం తెలపాలి. పంట పెట్టుబడుల కోసం ప్రభుత్వం రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ప్రవేశపెట్టనుంది. దీని అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ చేపట్టింది. పంటలు వేసిన వారికే సాయం అందిస్తామని ఇప్పటికే వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్నందున వెంటనే పథకాన్ని అమలు చేయాలని

ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. దీనిపైనా మంత్రిమండలి చర్చించి నిర్ణయం వెల్లడించనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సీజన్ ముగుస్తున్నందున బీమా అమలు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపైనా స్పష్టత ఇవ్వనున్నారు.

కులగణనకు మార్గదర్శకాలు...

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులగణన చేపట్టాలని, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది.



2లో

**గంగ ఒడికి సిద్ధం అవుతున్న గణపయ్య**

అనంతచతుర్దశి కూడా మనకు ఎంతో ప్రముఖమైన రోజు. ఈ రోజున అనంతపద్మనాభ వ్రతం చేస్తారు. ఈ క్రమంలో తెలంగాణలో 17న మంగళవారం నిమజ్జనం జరుగనుంది.

# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన



**పాడిని హౌజ్ అరెస్ట్ చేయించి దాడి చేశారు**

**దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి**

**వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు**

**అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి**

**కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్**

**హైదరాబాద్:** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు

మిగతా 2లో



**మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్**

అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు

బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

2లో

**పాలేరు ఎడమ కాల్వ గండ్లను పూడ్చండి**

నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలి

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు



2లో

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
తెలంగాణ


# దశాబద్దాల తరవాత దోడాకు ప్రధాని

**శ్రీనగర్:** ప్రధానిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వినూత్న నిర్ణయాలతో దూసుకు పోతున్న ప్రధాని నరేంద్రమోదీ మరో సంచలనానికి తెరతీసారు. ఎర్రకోటపై బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ ప్రొటెక్షన్ లేకుండానే గత 11 ఏళ్లుగా ప్రసంగిస్తూ వస్తున్న మోదీ.. ఇప్పుడు జమ్ము కశ్మీర్‌లో అత్యంత సున్నిత ప్రాంతమైన దోడా జిల్లా ఎన్నికల ర్యాలీలో శనివారం పాల్గొన్నారు. కాశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు అన్ని పార్టీలు తమ పూర్తి బలాన్ని ఇచ్చాయి. బీజేపీ కూడా మిషన్ 50లో నిమగ్నమై ఉంది. ఈ లోయ ప్రాంతంలో కమలం వికసించాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తర్వాత ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ కశ్మీర్ నుంచి ఎన్నికల సందడి చేస్తున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు దోడాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించి చరిత్ర సృష్టించారు. నాలుగు దశాబ్దాల తర్వాత అంటే 45 ఏళ్ల తర్వాత ఓ ప్రధానమంత్రికి ఇదే తొలి ర్యాలీ కావడం విశేషం. 1979లో ఇందిరా గాంధీ దోడాలో ర్యాలీ నిర్వహించారు. దోడా అనేక దశాబ్దాలుగా తీవ్రవాదంతో ప్రభావితమైంది. ర్యాలీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ జరిగే ప్రదేశాన్ని డ్రోన్లతో పర్యవేక్షించారు. దీని కోసం మొత్తం కాంప్లెక్స్‌ను సీల్ చేశారు. పరిసర ప్రాంతాల్లో భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. దోడాలో ప్రధాని ర్యాలీ చీనాబ్ ప్రాంతంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. దోడా చీనాబ్ ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. చీనాబ్ ప్రాంతంలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అవి దోడా, దోడా వెస్ట్, భదర్వా, కిష్త్వార్, ఇంద్రవాల్, పదర్-నాగసేని, రాంబన్, బనిహాల్. బీజేపీ మిషన్ 50కి అన్ని సీట్లు కీలకం. జమ్మూలోని మొత్తం 43 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది. గతంలో 1979లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడ సమావేశం నిర్వహించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల మధ్య పక్కనే ఉన్న కిష్త్వార్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. చీనాబ్ ప్రాంతంగా పేరొందిన జమ్మూ కశ్మీర్‌లో ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ 13 రోజుల్లో మూడు ఎన్నికల ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలు జమ్మూ కశ్మీర్‌లో మిషన్ 50 గమ్యాన్ని చేరుకోవడానికి బీజేపీ ప్లాన్ చేస్తుంది. ఈ ర్యాలీల ద్వారా బీజేపీ ప్రత్యర్థుల దుష్ప్రచారానికి మోదీ కౌంటర్ ఇచ్చారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదిల్లో జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లి ఎన్నికల పోలింగ్ జరగనుంది. కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.

# కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

**చండీఘడ్:** ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. కాశ్మీర్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేపట్టారు. తొలిసారి దోడా జిల్లాలో పర్యటించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. ఆ తరహా పార్టీలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని దెబ్బతీశాయని విమర్శించారు. ఇకముందు అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు ముగిశాయని చెప్పారు. అలాగే భాజపా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి.

2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదన్న సంగతి మీకు తెలిసిందే. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్తనాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి



చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి అని మోదీ మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు. ఇదిలా ఉంటే.. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపూర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇదిలావుంటే కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానాలోనూ బీజేపీకి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుక్షేత్రలో జరిగిన ర్యాలీలో మోదీ శనివారంనాడు పాల్గొని ప్రసంగించారు.

రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను

మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం

చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

**అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు**

**బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**

హైదరాబాద్:: మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

# గంగ ఒడికి సిద్ధం అవుతున్న గణపయ్య



హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. నిమజ్జనంతో ఈ యేడు ఉత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజుల పాటు పూజలను అందుకున్న గణపయ్య పదో రోజైన అనంత చతుర్దశి రోజున నిమజ్జనంతో గంగమ్మ ఒడిలోకి చేరతాడు. అనంత చతుర్దశి రోజున ప్రజలు గణపతి విగ్రహాన్ని ఎంతో వైభవంగా, సంగీత వాయిద్యాలతో ఊరేగిస్తూ నది దగ్గరకు తీసుకుని వెళ్లి నిమజ్జనం చేస్తారు. అనంతచతుర్దశి కూడా మనకు ఎంతో ప్రముఖమైన రోజు. ఈ రోజున అనంతపద్మనాభ వ్రతం చేస్తారు. ఈ క్రమంలో తెలంగాణలో 17న మంగళవారం నిమజ్జనం జరుగనుంది. గణపతి బప్ప మళ్లీ ఏడాది తమ ఇంటికి తీసుకుని రావాలని ప్రార్థిస్తారు. గణేశిష్ ఉత్సవం భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిధిన ప్రారంభమవుతుంది. ఈ పండుగ భాద్రపద మాసంలోని శుక్ల పక్షం చతుర్దశి తేదీ వరకు కొనసాగు తుంది.ఈ 10 రోజులు వినాయకుడు ఇళ్ళలో

, పూజా మండపాలలో కొలువుదీరి పూజలను అందుకుంటాడు. వేద క్యాలెండర్ ప్రకారం అనంత చతుర్దశి తిథి 16 సెప్టెంబర్ మధ్యాహ్నం 03:10 గంటలకు ప్రారంభమవుతుంది. అనంత చతుర్దశి రోజున ఉదయం 6.20 గంటల నుండి 11.44 గంటల వరకు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి ఉదయం 9.23 నుంచి సాయంత్రం 9.28 వరకు శుభ సమయం. ఈ శుభ సమయంలో గజాననుడి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం.గణేశుడిని నిమజ్జనం చేయడానికి ముందుగా చెక్క ఆసనాన్ని సిద్ధం చేయండి. దానిపై స్వస్తిక్ గుర్తుని వేసి గంగాజలంతో శుద్ధి చేయండి. పసుపు రంగు వస్త్రాన్ని పరచి దానిపై వినాయక విగ్రహాన్ని ఉంచి.. కొత్త బట్టలు వేసి పసుపు, కుంకుమ అద్దండి. అనంతరం ఆసనంపై అక్షతలు వేసి గణపతి విగ్రహానికి పూలు, పండ్లు, మోదకం మొదలైన వాటిని సమర్పించండి. బప్పా విగ్రహాన్ని నిమజ్జనం చేసే ముందు పూర్తి నియమ నిబంధలనతో పూజించండి. గణపతి తిరిగి తమ ఇంటికి మళ్ళీ తిరిగి రమ్మనమని ప్రార్థించండి. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి హారతి ఇవ్వండి. ఆ తరువాత గణేశ విగ్రహాన్ని ఆచారబద్ధంగా నిమజ్జనం చేయండి. పుజాదికార్యక్రమాల సమయంలో ఏమైనా తెలిసి తెలియక తప్పులు చేస్తే క్షమించమని గణపయ్యను అడగండి. వచ్చే ఏడాది మళ్లీ ఇంటికి రమ్మనమని ప్రార్థించడం ద్వారా ఉత్సవాలు ముగుస్తాయి.

# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన



లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్‌క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఎసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

న్యూఢిల్లీ: దేశంలో నైరుతి రుతుపవనాలు పర్వతాల నుంచి మైదానాల వరకు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నేడు, రేపు కూడా పలు రాష్టాల్ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని గంగా తీరాలలో సెప్టెంబర్ 15 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఇది కాకుండా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, గుజరాత్ అన్ని ఈశాన్య రాష్ట్రాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు మిజోరాం, త్రిపుర, అసోం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాల్లో సెప్టెంబరు 14, 15 తేదీల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని కత్రాలోని త్రికూట పర్వతంపై రోజంతా పొగమంచు కారణంగా మా వైష్ణో దేవి వద్దకు హెలికాప్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయినప్పటికీ, బ్యాటరీ కార్, రోప్‌వే సేవలు కొనసాగించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 18 వేల మంది భక్తులు అమ్మవారిని కొలుస్తూ భవనం వైపు బయలుదేరారు. జ్యోతిర్మఠం-మలారి రహదారిని మూసివేయడంతో 47 మంది వ్యక్తులు మార్గమధ్యంలో చిక్కుకుపోయారు. పార్థదీప్‌లో కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ హైవే శుక్రవారం రోజంతా మూసివేయబడింది. సిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో శనివారం వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సిమ్లా హెచ్చరికలు జారీ చేసింది.

# పాలేరు ఎడమ కాల్వ గండ్లను పూడ్చండి

ఖమ్మం: జిల్లాలోని పాలేరు ఎడమ కాల్వకు పడిన గండి పనులను 24 గంటలూ కొనసాగేలా చేసి నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తాం. వరద సాయం కోసం వారంలోగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలుస్తానన్నారు. గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులపై ఆరా తీశారు. కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులను కూడా సమాంతరంగా నిర్వహించాలని సూచించారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెం.మీ. మేర కుంభవృష్టి వర్షం పడింది. ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జి కొట్టుకుపోయి పెద్ద ఎత్తున నష్టపోయాం అన్నారు. వరద సాయం కోసం వారంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తానని చెప్పారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం అందిస్తాం. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం, తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# మీ దీదీగా వచ్చా..ఆందోళన విరమించండి




**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న జూనియర్ వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈక్రమంలో శనివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడారు. స్వయంగా ఆమె నిరసన శిబిరానికి వెళ్లి.. వైద్యులు తిరిగి విధుల్లో చేరాలని కోరారు. ఈ హత్యాచార ఘటనను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం 'స్వస్థ్ భవన్' ఎదుట జూనియర్ వైద్యులు గత నెల రోజులుగా ఆందోళన సాగిస్తున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం నిరసన శిబిరానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెళ్లారు. ఆమెను చూడగానే 'న్యాయం కావాలి' అంటూ జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.

. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో నేనూ విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు. కానీ సమస్యను పరిష్కరించేందుకు

మీతో చర్చల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నా. భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్ చేసేందుకు వచ్చా. ఇక్కడికి నేను ముఖ్యమంత్రిగా రాలేదు. మీ దీదీగా వచ్చా. నాకు సీఎం పదవి ముఖ్యం కాదు. కానీ, నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడపట్లేదు కదా.

వేగుచుక్క
TELUGU DAILY NEWS
3
ఆదివారం 15 సెప్టెంబర్ 2024



# ఒకే రోజు పలు కార్యక్రమాలు, నిమజ్జనం సజావుగా సాగేలా చర్యలు.

## - పటిష్ట బందోబస్తు ఏర్పాటు :సీపీ.

**హైదరాబాద్:** వినాయక చవితి సందర్భంగా హైదరాబాద్‌లో గణపతి నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 25వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకేరోజు మూడు కార్యక్రమలు ఉన్నందున పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజే విమోజన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లో బిజెపి సమావేశం, ఉదయం, పబ్లిక్ గార్డెన్స్‌లో సిఎం జెండావందనం ఉంటుందన్నారు. అలాగే పాతబస్తీలో మిలాద్ నబీ ఉరేగింపు ఉందని అన్నారు. దీంతో నిమజ్జనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నారు. గణేశ్ పండగ సందర్భంగా నగరవ్యాప్తంగా భారీఎత్తున స్వామివారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. చిన్నపెద్ద విగ్రహాలు కలిపి మొత్తం లక్షల్లో ఉండే అవకాశం ఉంది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఘర్షణలు, ప్రాణనష్టం, ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర సీపీ సీవీ ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. సిటీ నుంచి 15వేల మంది సిబ్బంది, బయట నుంచి మరో 10వేల ఫోర్స్ రంగంలోకి దిగి భద్రతను పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. సెప్టెంబర్ 16, 17తేదీల్లో పెద్దఎత్తున నిమజ్జనాలు ఉండడంతో.. ఈ రెండు తేదీల్లో సుమారు 40గంటలపాటు 25వేల మంది పోలీసులు నగరాన్ని పహారా కాస్తారని వెల్లడించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ ఆనంద్ కోరారు.

# 17న రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలి.

## - బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 14:**

తెలంగాణ బహుజన శ్రామిక జాతుల సాయుధ ప్రతిఘటన పోరాటం సెప్టెంబర్ 17, రైతాంగ పోరాటమే కాదని, అది వృత్తి, ఉత్పత్తి జాతులైన బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన పోరాటమని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగరంలో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన నాలుగు వేల మంది బహుజన శ్రామిక గెరిల్లా యోధులను స్మరిస్తూ శనివారం శ్రద్ధాంజలి ఘటించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీ బాంచన్ దొర, నీ కాల్మొక్త అంటూ దీనంగా వంగి వంగి దండాలు పెట్టిన బహుజన శ్రామిక జాతులైన బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలచే బందూకులను పట్టించి, ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని అన్నారు. తెలంగాణ బహుజన శ్రామిక కులాల, సమర నినాదపు సామ్యవాద ఎర్రజెండా అండతో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1946 నుండి 1951వరకు జరిగిన మహత్తరమైన సాయుధ ప్రతిఘటన పోరాటాన్ని , బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. 1930లోనే ఉత్పత్తి జాతులైన కుమ్మరి,కమ్మరి, వడ్డెర, విశ్వకర్మ, పద్మశాలి, గౌడ్, యాదవ్, ముదిరాజ్, గ్రామీణ ప్రాంత ప్రజా కళాకారులైన సంచార జాతులకు చెందిన తదితర బిసి వృత్తి కులాలు, మాదిగ, మాల వాటి ఉపకులాలు, ఆధిపత్య దోపిడి కులాలకు చెందిన భూస్వాముల ఎట్టిచాకిరితో యుద్ధం చేశారని అన్నారు. నిజాం నిరంకుశ ప్రభుత్వ రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన ప్రజలకు అప్పటి కేంద్ర ప్రభుత్వం అడంగా ఉండకుండా, నాటి ప్రధాని నెహ్రూ, కేంద్ర హోంమంత్రి పటేల్ నాయకత్వంలోని కేంద్ర సైన్యాలు నాలుగు వేల మంది బహుజన శ్రామిక జాతుల గెరిల్లా యోధులను హత్యలు చేశారని అన్నారు. దాదాపు ముప్పై వేల మంది బహుజన మహిళలపై అత్యాచారాలు, నలభై వేలమంది కమ్యూనిస్టు ఉద్యమ అభిమానులను, కార్యకర్తలను నిర్భంధ కేంద్రాల్లో చిత్రహింసలు పెట్టారని వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం సాయుధ రైతాంగం పోరాటంగానే చెప్పడమంటే చరిత్రను విస్మరించడమే అవుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ సమాజంలోని 93% ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ఉపాధ్యక్షులు సాయి కాంబ్లె, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్ఎస్ సి విద్యార్థులకు "విజయస్ఫూర్తి" కార్యక్రమం.



**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, సెప్టెంబర్ 14:**

మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించనున్నారు. కోటర్మూరు గ్రామం లోని జి ఆర్ గార్డెన్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఏర్పాటు చేసింది. అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్న ప్రతి పాఠశాల తమ పదవ తరగతి విద్యార్థులను ఈ కార్యక్రమానికి పంపాలని, విద్యార్థులకు బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే పిల్లలను మానసికంగా దృఢంగా తయారుచేయడానికి, ప్రతీ సబ్జెక్టు యొక్క మెలుకువలు తెలుపడానికి ఈ ప్రోగ్రాం చేయడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు భరత్ చంద్ర మల్లయ్య, కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ప్రోగ్రాం కన్వీనర్లు శ్రీ భాషితా సుందర్, నలందా ప్రసాద్ లు తెలిపారు.

# హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్.

## - నిర్వహణ తీరుపై సంతృప్తి.





**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 14 :**

నగరంలోని వినాయకనగర్ లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బోధనా సిబ్బంది హాజరును, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. వినాయకనగర్ సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థినులు అనునిత్యం బోర్గం(పి) పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు రవాణా వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, బడి వేళల్లో ఉదయం, సాయంత్రం పూట బస్సు సదుపాయం కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, సహాయ సంక్షేమ అధికారి భూమయ్య, మోపాల్ ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

# సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ గా మార్చాలి.

## - పిడిఎస్ యూ డిమాండ్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 14:**



నగరంలోని గిరిరాజా కాలేజీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా శనివారం పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ, గిరిరాజ్ డిగ్రీ, పీజీ కళాశాలలో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటారని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో ట్యూషన్ ఫీజు చెల్లించకపోవడం వలన విద్యార్థుల పైన అదనపు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. పీజీ విద్యార్థులకు సంవత్సరానికి 36వేలకు 20 వేలు మాత్రమే ట్యూషన్ ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, మిగతా ఫీజు విద్యార్థుల పైన భారం పడుతుందని, డిగ్రీ విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో కోర్స్ ఫీజు ప్రభుత్వం చెల్లించడం లేదని అన్నారు. ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ, పీజీ అటానమాస్ కాలేజీకి బయట ప్రవేట్ కాలేజీకి ఎటువంటి తేడా లేదని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ కొర్సులుగా మార్చి, ట్యూషన్ ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు వంశీ, విష్ణు, సిద్ధార్థ ,సాయి, అభిరామ్, వంశీ కార్తీక్, తరుణ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు .




# ముగిసిన సీతారాం ఏచూరి తుదివీడ్కోలు

**పలువురు ప్రముఖుల నివాలి అనంతరం ర్యాలీ**

**ఎయిమ్స్ పరిశోధనలకు భౌతిక కాయం అప్పగింత**

**న్యూఢిల్లీ:** కామ్రేడ్ సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులు వైద్య పరిశోధన కోసం ఆయన భౌతికకాయాన్ని దానం చేశారు. దీనికి సంబంధించిన పత్రాలపై వారు సంతకం చేసి, సీతారాం భౌతిక కాయాన్ని ఎయిమ్స్ హాస్పిటల్ కు అప్పగించారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయం తిరిగి ఎయిమ్స్ కి చేరుకున్నది. ఎయిమ్స్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు సీతారాం ఏచూరికి ఆఖరి సల్యూట్ చేసి కన్నీటి వీడ్కోలు పలికారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు కుటుంబ సభ్యులు, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించేందుకు తరలివచ్చారు. ప్రముఖ చరిత్రకారిణి ప్రొఫెసర్ రొమిల్లా థాపర్, కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళు లర్పించారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. ధ్యాహ్నం 3 గంటలకు ఎకెజి భవన్ నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగించారు. యిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళులర్పించే కార్యక్రమం కొనసాగింది.

# గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీపై ముందడుగు.

## - మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సచివాలయంలో సమావేశం.

## - నాలుగు అంశాలపై ప్రభుత్వం జీఓలు తీయాలని నిర్ణయం.



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 14:**

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కన్వీనర్ గా ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచన మేరకు అందుబాటులో ఉన్న గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు, గల్ఫ్ వలసల నిపుణులు, అధికారులతో చర్చించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'అభయ హస్తం' ఎలక్షన్ మేనిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం' పేరుతో ఇచ్చిన నాలుగు హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం (చొప్పదండి), డా. మాకునూరి సంజయ్ కుమార్ (జగిత్యాల), కెఆర్ నాగరాజు (వర్ధన్నపేట), డా. ఆర్. భూపతి రెడ్డి (నిజామాబాద్ రూరల్), జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కార్పొరేషన్ చైర్మన్లు అనిల్ ఈరవత్రి, సుంకేట అన్వేష్ రెడ్డి, నాయకులు పి. వినయ్ రెడ్డి (ఆర్మూర్), కూచాడి శ్రీహరి రావు (నిర్మల్ డిసిసి అధ్యక్షులు ), వలస నిపుణులు అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, గల్ఫ్ వలస కార్మిక నాయకులు మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, స్వదేశ్ పరికిపండ్ల, గల్ఫ్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , లిజీ జోసెఫ్, వెలిశాల రాజేందర్ రావు , పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎన్నారై విభాగం అధికారి ఇ. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.
గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ముందుగా నాలుగు అంశాలపై ప్రభుత్వం జీఓలు తీయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

- ✍ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు 2023 డిసెంబర్ 7 నుంచి గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.
- ✍ గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీ ఏర్పాటు చేయాలి.
- ✍హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ప్రత్యేక 'ప్రవాసి ప్రజావాణి' కౌంటర్ ఏర్పాటు చేయడం.
- ✍గురుకుల పాఠశాల, కళాశాల లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు అడ్మిషన్లలో ప్రాధాన్యత కల్పించాలి.






# మోడీ ఇంట్లో కొత్త జీవి లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని

న్యూఢిల్లీ: మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చింది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూడను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో ఘనంగా "అన్నదానం".






పెద్ద ఎత్తున పాల్గొన్న కాలని ప్రజలు.

గణేష్ ఉత్సవాల్లో బాగంగా క్రీడ పోటీలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 14:**

నగరంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలోని కారు గ్యారేజి వద్ద ఎర్పాటు చేసిన శివ పుత్ర గణేష్ మండపం వద్ద శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. దీనికి కాలని ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భక్తి శ్రద్ధలతో గణేషున్ని దర్శించుకొని, అన్నప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సాయత్రం సమయంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా మహిళలకు, పిల్లలకు క్రీడ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ పుత్ర గణేష్ ఉత్సవాల నిర్వాహకులు సాయి, వరుణ్, విజెందర్, ఆస్సు, సిద్దార్థ, అక్షయ్, ఆర్యణ్, అఖిల్, సుమేత్, బన్ని, సిద్దిరాములు, వెంకటేష్, శ్రీను, గంగారెడ్డి, అనిల్, మణేష్, నాని, భూమేష్, సబిత, స్వప్న, అనసుయ, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.





# నలంద ప్రీ స్కూల్ లో "ఫుడ్ ఫెస్టివల్ "












**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, సెప్టెంబర్ 14**

: పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద ప్రీ స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అనేకరకాల రుచికర ఆహార పదార్థాలను తయారు చేసి తీసుకువచ్చారు. ఆ పదార్థాలను ఉపాధ్యాయులకు, తోటి విద్యార్థులకు రుచి చూయించారు. ఈ ప్రోగ్రాం లో రుచికరమైన భోజనలు తయారు చేసిన విద్యార్థులకు మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్ , సాగర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయత నిలబెట్టేది "హిందీ బాష"

## - సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, సెప్టెంబర్ 14:**

జాతీయత నిలబెట్టేది, కోట్లాది మంది ప్రజల హృదయ స్పందన హిందీ బాషా అని, స్వాతంత్ర్య ఉద్యమంలో హిందీ భాష ప్రధాన భూమిక పోషించిందని విభిన్న ప్రాంతాల వ్యక్తుల భావ వ్యక్తీకరణలో చోటుచేసుకున్న అవాంతరాలను అధిగమించి చైతన్యం కలిగించిన భాష హిందీ అని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. హిందీ దినోత్సవాన్ని (హిందీ దివస్) సత్యశోధక్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, స్వాత్యంత్ర సమరంలో హిందీ భాషను ఆయుధంగా మలచుకొని పోరాటం చేశారని, దేశంలో అధిక సంఖ్యలో మాట్లాడే భాష, పలకడానికి సులభంగా అర్థం అయ్యేది, అక్షర్జ్ఞనము లేని వారు కూడ అనర్గళంగా మాట్లాడే భాష హిందీ అని అన్నారు.

భారత దేశంలో విభిన్న ప్రాంతాల భాషల జాతుల, మతాల ప్రజలు ఉన్నారని, వారందరినీ ఒక్క తాటిపై ఉంచడంలో కీలకమైన మాధ్యమం హిందీ భాష అని అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో హిందీ మాట్లాడుతున్నారని, ఈ భాషపై విద్యార్థులు ప్రావీణ్యం సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీ భాషాంశాలలో చిత్ర లేఖనం వ్యాస రచన ఉపన్యాసం పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎస్టీపై హోట్ యజమాని వ్యాఖ్యలు

**చెన్నై:**తమిళనాడుకు చెందిన అన్నపూర్ణ హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పిన వీడియోపై ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. కాంగ్రెస్‌తో పాటు తమిళనాడుకు చెందిన ఇండియా కూటమి భాగస్వామ్య పక్షం డీఎంకే సైతం ఈ వీడియోపై బీజేపీని టార్గెట్ చేశాయి. నిర్మలా సీతారామన్ భయపెట్టి క్షమాపణలు చెప్పించుకున్నా రంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారంట్' యజమాని శ్రీనివాసన్ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. హోటల్ ఓనర్‌తో క్షమాపణలు చెప్పించడం సిగ్గు చేటని అన్నారు. ఓ సమావేశంలో జీఎస్టీపై మాట్లాడినందుకే అతడితో బలవంతంగా నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పించారని మండిపడ్డారు. ఇది ఎంతో నిరుత్సాహకరమైన చర్య. కేంద్ర మంత్రి స్థాయిలోని వారు అలా చేయడం సిగ్గు చేటు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలు చూస్తూనే ఉన్నారని స్టాలిన్ పేర్కొన్నారు. ఓ హోటల్ యజమానితో క్షమాపణలు చెప్పించుకోవడం సిగ్గుచేటంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీజేపీ సైతం కాంగ్రెస్, డీఎంకేకు కౌంటర్ ఇస్తోంది. శ్రీనివాసన్ స్వచ్ఛందంగా తనకు తానుగా క్షమాపణలు చెప్పారని.. దీనివెనుక ఎలాంటి ఒత్తిడి లేదని బీజేపీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళనాడుతో పాటు దేశ వ్యాప్తంగా నిర్మలా సీతారమన్‌కు హోటల్ యజమాని క్షమాపణలు చెప్పిన వీడియో వైరల్ అవుతోంది. ఇదిలావుంటే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన కోవైలో సెప్టెంబర్ 12న జీఎస్టీపై సందేహాల నివృత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అన్నపూర్ణ హోటల్స్ యజమాని శ్రీనివాసన్ ఈ సమావేశంలో కొన్ని రకాల తినుబండారాలపై విధిస్తున్న జీఎస్టీపై తన అభ్యంతరాలను ఆర్థిక మంత్రికి తెలియజేశారు. స్వీట్స్‌పై 5 శాతం జీఎస్టీ విధిస్తుండగా.. నమ్‌కీన్స్ (హాట్)పై 12 శాతం జీఎస్టీ సబబు కాదన్నారు. అలాగే బన్నుకు జీఎస్టీ లేకపోయినా క్రీమ్ బన్నుకు 18శాతం జీఎస్టీ విధిస్తుండటంతో కొనుగోలుదారులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని.. రకరకాల జీఎస్టీలతో ఒకోసారి బిల్లు వేసే కంప్యూటర్ తికమక పడుతోందని సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రశ్నలకు నిర్మలా సీతారమన్ సమాధానం చెప్పారు.